
# రహదారి భద్రత అందరి బాధ్యత : సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణాపాయాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చని జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాలు, పోస్టర్లను జిల్లా రవాణా అధికారిణి జి.దుర్గా ప్రమీలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ.. జనవరి 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, విద్యార్థులకు వాహన చోదకులకు వివిధ రూపాల్లో అవగాహన కల్పించనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు బస్వరెడ్డి (అడ్మిన్), రామ్ చందర్ రావ్ (ఏఆర్), ఉమామహేశ్వరరావు . జిల్లా రవాణా అధికారులు బి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, నాగలక్ష్మి, అజయ్ కుమార్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఏసీపీ




మస్తాన్ అలీ, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు, ట్రాఫిక్ సీఐ పి.ప్రసాద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఈదార్ జిల్లా మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే




**నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని తపస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను గురువారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, తపస్ సంస్థ చేసే కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. నగరంలో తపస్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేలా క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తపస్ ఇందూరు జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన చారిలను ఎమ్మెల్యే ఈ సందరరేగా శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రామక ృష? రెడ్డి, కీర్తి సుదర్శన్, మాజీ జిల్లా అధ్యక్షురాలు క ృష?వేణి, జిల్లా ప్రతినిధులు సంజయ్ పాండే, శ్యాం ప్రసాద్, శ్రీకాంత్, రమణ, శివ ప్రసాద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# సముద్రాల వేణుగోపాలచారి మీద ఆశలు పెంచుకొన్న బజార్ హత్నూర్ ప్రాంతజనాలు.

**బజార్ హత్నూర్, జనవరి 1(డిడి 9వార్త):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని బజార్ హత్నూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు మాజీ మంత్రి,
ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధి అయిన సముద్రాల వేణుగోపాల చారీ మీద ఆశలు పెంచుకున్నారు.నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో ఆయన ఎమ్మెల్యే గా, రాష్ట్ర ప్రభుత్వంలో తిరుగులేని నాయకుడు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్న సమయంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి టీడీపీ నుంచి ఎంపీగా గెలిచిన సందర్బంగా బజార్ హత్నూర్ మండలంలోనే కాకుండా బోథ్ ప్రాంతంలో పలు చిన్న నీటి పారుదల శాఖ నుంచి చెరు
వులు మంజూరు ఇప్పించారు. విద్యుత్ సబ్ స్టేషన్లు,రవాణా సౌకర్యాలు మెరుగు పరిచారు.
ఆయన ఇటీవల సర్పంచ్ ఎన్నికల సందర్బంగా బజార్ హత్నూర్ మండలం, బోథ్ ప్రాంతంలో పర్యటన చేశారు.ఆయన పర్యటనతో ఇక్కడ పలు సమస్యలను చెప్పుకొనే
అవకాశం ఇక్కడి వారికీ దక్కిం
ది.ప్రస్తుత అధికార ప్రభుత్వం లో టీపీసీసీ అధికార ప్రతినిధి
గా కొనసాగుతున్నందున ప్రజలు వేణుగోపాల చారి పై ఆశలు పెంచుకున్నారు. పదవిలో ఉన్న లేకున్న మాట ఇస్తే తప్పని మనిషిగా ఈ ప్రాంతం ప్రజలు నమ్ముతారు.
బోథ్ ప్రాంతం రవాణాలో వెనుక బడింది. రోడ్లు సరిగా లేవు. రెవిన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్ లు, ప్రాజెక్టుల
కాలువలకు తూట్లు పడిన పట్టింపు



లేక మరుగున పడిన దాఖాలాలు
ఎన్నో ఉన్నవి. నిజాం కాలం నాటి రోడ్లు పట్టించుకొనే వారులేక అవి కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. పునరావాస గ్రామాలవారికి ఇప్పటికి గూడు లేదు. పొలం బాట ప్రభుత్వం చెపుతుందిగానీ ఇక్కడ రైతుల పొలాలకు రహదారులు లేక వ్యవసాయం కుంటుపడింది. వ్యవసాయభూములు బీడు భూములుగా మారి రైతులు కూలీల అవతారంలు ధాలు
స్తున్నారు. కొంతమంది రైతులు
అప్పుల పాలు అయి ఆత్మ హత్యలు
చేసుకొని బలవంతపుమరణాలు
చేసుకొని వారి జీవితాలకు ముగింపు
పలుకుతుంటే అలాంటి రైతుల



కుటుంబంలు రోడ్డున పడి పడరాని
పాట్లు పడుతున్నారు. రైతుల గోస
హరుగోస అవుతుంది. ఎడారిలో ఎండమావిలా చారి పర్యటన
పలువురి ఆశలు రికేత్తించినట్లు
అయినది.ఆయన బోథ్ ప్రాంతం
అభివ ృద్ధి పట్ల ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని ఈ ప్రాంతం ప్రజలు
కోరుతున్నారు.కొంతమంది ఆయన
ఉంటున్న హైదరాబాద్ నివాసంకు
వెళ్లి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు
చెప్పి ఇక్కడ పరిస్థితులు విన్నపం చేసి వస్తున్నారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత : సీపీ సాయి చైతన్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణాపాయాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చని జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాలు, పోస్టర్లను జిల్లా రవాణా అధికారిణి జి.దుర్గా ప్రమీలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ.. జనవరి 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, విద్యార్థులకు వాహన చోదకులకు వివిధ రూపాల్లో అవగాహన కల్పించనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు బస్వరెడ్డి (అడ్మిన్), రామ్ చందర్ రావ్ (ఏఆర్), ఉమామహేశ్వరరావు . జిల్లా రవాణా అధికారులు బి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, నాగలక్ష్మి, అజయ్ కుమార్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు, ట్రాఫిక్ సీఐ పి.ప్రసాద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఈదార్ జిల్లా మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి పెరగనున్న సిగరెట్, బీడీ, పాన్ మసాలా ధరలు..

**(డీడీ9 వార్త)** పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ. బీడీలపై 18 శాతం జీఎస్టీ.. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్.. జీఎస్టీ, అదనపు ఎక్సైజ్ ట్యాక్స్ తో పెరగనున్న సిగరెట్, బీడీ ధరలు. జీఎస్టీ, సెస్ తో పెరగనున్న పాన్ మసాలా ధరలు.. ప్రస్తుతం ఒక్క సిగరెట్ రూ.18.. ఫిబ్రవరి 1 నుంచి ఒక్క సిగరెట్ ధర రూ.72.




# చిన్నారుల నవ్వుల మధ్య.. నూతన సంవత్సర వేడుకలు

### - స్నేహ సొసైటీలో లయన్స్ క్లబ్ సేవ

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** నూతన సంవత్సర వేడుకలు ఆడంబరాల కోసం కాకుండా.. అభాగ్యుల ఆకలి తీర్చడానికి, వారి ముఖాల్లో చిరునవ్వు నింపడానికి వేదిక కావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ సభ్యులు చాటిచెప్పారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని, లయన్ గోవింద్ రెడ్డి మన్మడు రేవంత్ తేజ రెడ్డి పుట్టినరోజు సందరరేగా నిజామాబాద్‌లోని స్నేహ సొసైటీ (మానసిక వికలాంగుల పాఠశాల)లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందరరేగా లయన్ అనూష, లయన్ కె. సవిత, లయన్ మహాలక్ష్మి తమ సొంత ఖర్చులతో పిల్లలకు నూతన వస్త్రాలు, బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంబరాల పేరిట వ ృథా ఖర్చులు చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు. లయన్స్ డిస్ట్రిక్ట్ ఐ క్యాంప్ చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాసరావు పాల్గొని క్లబ్ సేవలను అభినందించారు. ఈ





కార్యక్రమంలో చైర్మన్‌గా కంచోజీ సత్యనారాయణ, కో-చైర్మన్‌గా కుమ్మరి పోశెట్టి, కార్యదర్శి కుమ్మరి పోశెట్టి, కోశాధికారి కంచోజీ సత్యనారాయణ, స్నేహ సొసైటీ కరస్పాండెంట్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 130 మంది అరెస్ట్ : సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** నూతన సంవత్సర సంబరాల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపింది. డిసెంబర్ 31 వేడుకల సందరరేగా జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ముమ్మర తనిఖీల్లో మొత్తం 130 మంది పట్టుబడ్డారని జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య గురువారం ప్రకటనలలో వెల్లడించారు. నూతన సంవత్సర స్వాగత వేడుకల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు నగర ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో పోలీసు బ ృందాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాయి. ప్రతి కూడలిలోనూ బ్రీత్ అనలైజర్ల ద్వారా వాహనదారులను తనిఖీ చేశారు. ఇందులో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ.. ప్రజలందరూ సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలన్న లక్ష్యంతోనే ఈ తనిఖీలు చేపట్టామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడేందుకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేశామని వివరించారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఈ సందరరేగా ఆయన అభినందించారు

# గురుకుల పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తా

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల పరిధిలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని గురుకుల ఉపాధ్యాయ బ ృందం ఎడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కందగట్ల రామ్ చందర్‌ను కోరారు. గురువారం మండల కేంద్రంలో ప్రిన్సిపాల్ గంగాశంకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సర్పంచ్‌ను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయనను పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణకు అవసరమైన వస్తు సామాగ్రి కొరతగా ఉందని ఉపాధ్యాయులు సర్పంచ్ ద ృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థినుల ఆరోగ్యానికి ముప్పు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై సర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ.. గురుకుల పాఠశాల అభివ ృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో తాను స్వయంగా పాఠశాలను సందర్శించి, అక్కడ ఉన్న విద్యుత్, తాగునీరు, పారిశుధ్య సమస్యలను స్వయంగా పరిశీలిస్తానని సర్పంచ్ తెలిపారు. విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ నిధులతో తక్షణ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు శంకర్ గౌడ్, రవి, రాజు, సంతోష్, సాయిలు, బాబు కిరణ్, భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వరి నారుమడికి చలి గండం.. జాగ్రత్తలే శ్రీరామరక్ష : ఏఓ శ్వేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :** రబీ సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులు చలి తీవ్రత ద ృష్ట్యా నారుమడి సంరక్షణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాలూర మండల వ్యవసాయాధికారి శ్వేత సూచించారు. పెరుగుతున్న మంచు ప్రభావం వల్ల నారు ఎదుగుదల దెబ్బతినే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి పూట నారుమడిలో నీరు నిండుగా ఉంచి, ఉదయాన్నే ఆ నీటిని తొలగించి కొత్త నీటిని పెట్టాలని, చలి తీవ్రతను తట్టుకోవడానికి సాయంత్రం వేళల్లో నారుమడిపై పాలిథీన్ షీట్లు లేదా పట్టాలు కప్పి ఉంచి, ఉదయాన్నే తీసివేయాలని తెలిపారు. జింకు లోపం కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింకు సలోటు కలిపి చల్లాలని, మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి 19:19:19 ఎరువును లీటరు నీటికి 4-5 గ్రాములు కలిపి వాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ రూ. 2 వేలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని శ్వేత తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబరుతో స్థానిక రైతు వేదికకు వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రీ లేని వారికి పీఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని ఆమె స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి : సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూటిఎస్) బోధన్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులు ఎప్పుడూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలు తమ సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు క ృషి చేయాలని ఆకాంక్షించారు. డైరీ ఆవిష్కరణ అనంతరం సంఘం ప్రతినిధులు పలు ఉపాధ్యాయ సమస్యలను సబ్ కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎన్.సంజీవ్ కుమార్, జనరల్ సెక్రటరీ మహ్మద్ సలీం పాల్గొన్నారు. అలాగే మండల క్యాషియర్ వహీద్, సెక్రటరీ ఇస్సాక్ పాషా తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చొద్దు : ఐక్య రైతు సంఘం డిమాండ్



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని, పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం ఎడపల్లి మండలం జంలం గ్రామంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. పేదల పోరాట ఫలితంగా 2005లో ఉపాధి హామీ పథకం వచ్చిందని గుర్తు చేశారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే, రాష్ట్రం 10 శాతం మాత్రమే భరించేదని.. కానీ ఇప్పుడు చట్టంలో మార్పులు చేసి కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు భరించలేక పథకం అటకెక్కే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరునే కొనసాగించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని రూ. 600కి పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే కేంద్రం 90 శాతం నిధులను భరించాలని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, సుల్తాన్, సాయిలు, హెచ్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తా



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్న తరుణంలో కొందరు దుండగులు తమ వికృత చేష్టలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ పంచాయతీలో గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్ల స్టార్టర్లను ధ్వంసం చేసి, కేబుల్ వైర్లను కోసి పారేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై సర్పంచ్ పరిగె సాయిలు మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా నిరంతరం శ్రమిస్తున్నామని, పని చేస్తున్న మోటార్లను కావాలనే ధ్వంసం చేయడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. సర్పంచ్ గురించి చెడుగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబుల్ వైర్లు కోసివేయడం వల్ల నీటి సరఫరా నిలిచిపోయి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కు అయిన తాగునీటిని అడ్డుకుంటున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపిస్తామన్నారు. గ్రామ అభివ ృద్ధిలో రాజకీయం చేయకుండా, అందరూ కలిసికట్టుగా సహకరించాలని కోరారు. మరమ్మతులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

# బోధన్ వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
మున్సిపాలిటీల సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బోధన్ మున్సిపాలిటీలో కసరత్తు ముమ్మరమైంది. 2026 సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని పట్టణంలోని 1 నుండి 38 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధికారికంగా విడుదల చేశారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీఓ, మేనేజర్, టీపీబీఓ లతో పాటు సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వార్డుల వారీగా ఓటర్ల వివరాలను క్షుణ?ంగా పరిశీలించిన అనంతరం ఈ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ ముసాయిదా జాబితాపై ఓటర్లకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, మార్పులు చేర్పులు అవసరమైనా నిరీ?త గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ జాబితాను



పరిశీలించాలని కోరారు. త్వరలోనే అభ్యంతరాలను పరిష్కరించితుదిజాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంచాలి : బోధన్ సబ్ కలెక్టర్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక క ృషీ చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ ఆదేశించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా పాఠశాలలో అమలవుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ అమలు తీరును అధికారులతో కలిసి సమీక్షించారు. పాఠశాలలో నిర్వహించిన బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల ఫలితాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారి జవాబు పత్రాలను పరిశీలించి, విద్యా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని పెరార్మేర్స్, పీర్ లెర్నర్స్, టీచర్ సపోర్టెడ్ గ్రూపులుగా వర్గీకరించి బోధన సాగించాలని సూచించారు. ముఖ్యంగా 'సి' గ్రేడ్ సాధించిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. "మార్చి 2026 నాటికి వెనుకబడిన విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించాలి" అని స్పష్టం చేశారు. ఇందుకోసం రూపొందించిన కార్యాచరణను పక్కాగా అమలు చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించి.. ప్రమాదాలు నివారిద్దాం

**- బోధన్ ఇందూరు పాఠశాలలో రోడ్డు భద్రత సదస్సు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా గురువారం పట్టణంలోని ఇందూరు పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం నేరమని, 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్టు ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ లయన్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. విద్యార్థులు నేటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని, సమాజంలో మార్పు తెచ్చే



'భద్రతా దూతలు'గా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో రోడ్డు నిబంధనలను ఉల్లంఘించబోమని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోధన్‌లో భీమా కోరేగావ్ వీరులకు ఘన నివాళి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 01(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద శౌర్య దివాస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భీమా కోరేగావ్ యుద్ధంలో అంటరానితనంపై పోరాడి ప్రాణాలర్పించిన దళిత వీరులను వక్తలు ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందరరేగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా వక్తలు మాట్లాడుతూ.. 1818లో జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. 500 మంది మహర్ సైనికులు వేల సంఖ్యలో ఉన్న పీష్వా సైన్యాన్ని ఎదురించి సాగించిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గతంలో జరిగిన ఈ చారిత్రక సంఘటనలను గుర్తుచేసుకుంటూ, ప్రస్తుత సమాజంలో నెలకొన్న వివక్షపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. దళితుల వీరత్వం కేవలం గతం మాత్రమే కాదని, అది నేటి తరానికి నిరంతర ప్రేరణ అని వక్తలు పేర్కొన్నారు. వ్యక్తిగత చైతన్యాన్ని పెంపొందించుకుంటూ, సామాజిక సమానత్వం కోసం సమత సైనిక్ దళ్ వంటి సంస్థల బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత



సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

